సమాచారం

ఎర్రగడ్డ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

సనత్‌నగర్: టమాటా రూ.19, నల్ల వంకాయ 23, పొడుగు వంకాయ 23, బెండకాయ 50, పచ్చిమిర్చి 35, బజ్జీమిర్చి 35, క్యాప్సికమ్ 50, పచ్చకాకర 35, పందిరిబీర 45, క్యాబేజీ 9, క్యారెట్ 18, దొండ 35, గుండుబీన్స్ 45, గింజ చిక్కుడు 45, గోకరకాయ 40, కీర 25, దోస కాయ 21, బీట్‌రూట్ 15, ఉల్లిగడ్డ 18, ఆలుగడ్డ 19, చామగడ్డ 65, మొరంగడ్డ 18, కందగడ్డ 33, సొరకాయ 13, పొట్లకాయ 18, అరటికాయ 9 (ఒకటి), మునగకాయ 4-6, ముల్లంగి 3-5. ఈ ధరలు సోమవారం ఉదయం 9 గంటల వరకు అమలులో ఉంటాయి.

సెల్ట్ కోర్సుల్లో ప్రవేశాలు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ క్యాంపస్ సెల్ట్ (ఇంగ్లిష్ శిక్షణ కేంద్రం)కోర్సుల్లో ఈ నెల 20న నుంచి కొనసాగే తరగతులకు 18 వరకు దరఖాస్తులను స్వీకరించనునట్లు డైరెక్టర్ డాక్టర్ సవీన్ పేర్కొన్నారు. పది ఆ పై విద్య అర్హతలు గల ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, గృహిణు లు, ఇతరులు సెల్ట్ కోర్సుల్లో ప్రవేశానికి అర్హులని పూర్తి వివరాలకు 7989903001/833 1040963 నంబర్లను సంప్రదించాలన్నారు.

క్లుప్తంగా...

మున్నూరుకాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

చిక్కడపల్లి: మున్నూరుకాపుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ మున్నూరుకాపు యువ జన సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఆదివారం చిక్కడపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం అధ్యక్షుడు దశరథం, ప్రధాన కార్యదర్శి మహేందర్‌లు ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ శాసనసభ సమావేశాలు జరుగుతున్నందున కార్పొరేషన్ ఏర్పాటు విషయం అసెంబ్లీలో లేవనెత్తాలని ఈ సం దర్భంగా మున్నూరుకాపు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు విజ్ఞప్తి చేశారు. గ్రేటర్ ప్రధాన కార్యదర్శి ఎస్.నారాయణ తదితరులున్నారు.

అనుభూతి పొంది రాసేదే ఉత్తమ కవిత్వం

చిక్కడపల్లి: అనుభూతి పొంది భావాలకు అక్షర రూపమిస్తే అదే ఉత్తమ కవిత్వమని వేం కటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వీసీ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. ఆదివారం చిక్కడ పల్లి త్యాగరాయ గానసభలోని లలిత కళావేది కపై విమలసాహితీ సమితి ఆధ్వర్యంలో జరి గిన జాషువా స్మారక కవితల పోటీ విజేతలకు బహుమతుల ప్రదానోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ.. తెలుగు కవితా ప్రక్రియలో బహువాదాలున్నా.. ప్రజాపక్షం ప్రధానంగా సమాజహితంగా ఉండాలని విజేతలంతా పరిణితి చెందిన భావాలు కలవారేనన్నారు. ప్రగతిశీల కవి నిఖిలేశ్వర్, మాల్కాజిగిరి మేడ్చల్ అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి, కవి బిక్కికృష్ణ, విద్యాధరరావు, కవి పెద్దూరి వెంకటదాసు, సాహితీ విమర్శకులు డా. కోటేశ్వరరావు, రచయితలు శైలజమిత్ర, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

- కవితా పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలు వరుసగా నెల్లుట్ల రమాదేవి, నాగేశ్వరరావు, యాదయ్యతో పాటు మరో 20 మంది బహుమతులు అందుకున్నారు.

ఆకట్టుకున్న లలితారావు నిర్విరామగానం

చిక్కడపల్లి: వేదికలపై తనదైన శైలిలో నేపథ్య గాయమనులు సుశీల, జానకి, లీల, జిక్కిల పాటలను అలవోకగా పాడే లలితారావు విభిన్న గాన ప్రయోగంతో ప్రముఖుల ప్రశంసలు అం దుకున్నారు. ఆదివారం త్యాగరాయగానసభ ప్రధాన వేదికలో సాయి లలిత మ్యూజిక్ అకాడమీ నిర్వహణలో లలితారావు 12 గంటల పాటు నిర్విరామ గానలహరిలో పలు సిని మాలోని పాటలను ఆలపించి అందరి మన్న లను పొందారు. ఈ సందర్భంగా లలితారావు, టీఎస్‌రావు దంపతులను అభినందించారు. గోపికృష్ణ, సుదర్శన్, డాక్టర్ సంపత్‌కుమార్, వేణుగోపాల్, నందూరి లక్ష్మణ్, రేవతి, దమయంతి, సువర్ణ, అపర్ణ, ప్రముఖ గాయ కుడు త్రినాథరావు, కిన్నెర రఘురాం, గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి, ఆరాధన లోకం కృష్ణయ్య, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొ న్నారు. లలితారావు, టీఎస్‌రావు దంపతులను ఈ సందర్భంగా అభినందించారు.

పాక్షికంగా ఆంక్షల తొలగింపు

ఖైరతాబాద్: ఫార్ములా ఈ రేస్ నేపథ్యంలో ఈ నెల 7 నుంచి ఖైరతాబాద్, లక్డీకాపూల్ తదితర ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధిం చారు. దీంతో ఐదు రోజుల పాటు ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రయాణికులకు ఆదివారం సాయంత్రం నుంచి కాస్తా ఊరట లభించింది. ఖైరతాబాద్ ఫ్లై ఓవర్, తెలుగుతల్లి ఫ్లై ఓవ ర్లతో పాటు ఎన్టీఆర్ మార్గ్‌పై వాహనాల రాక పోకలకు అనుమతించడంతో ఖైరతాబాద్, లక్డీ కాపూల్ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గాయి. ఖైరతాబాద్ ప్రాంత వాసులు రాకపో కలతో పాటు నిత్యావసర పనులకు సైతం ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వచ్చిందని స్థాని కులు వాపోయారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిం చిన ఫార్ములా ఈ రేసింగ్ నేపథ్యంలో ఖైరతా బాద్ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

6 నెలలని.. 12 నెలలైనా..

- నత్తనడకన స్విమ్మింగ్ పూల్ పనులు
- పనుల్లో జాప్యం, అధికారుల మౌనం
- పూర్తి చేయాలంటున్న స్థానికులు
- విస్మరిస్తున్న ఉన్నతాధికారులు



2007లో వేసిన శిలాఫలకం


లాలాపేటలో కొనసాగుతున్న స్విమ్మింగ్ పూల్ నిర్మాణం

లాలాపేట: తార్నాక డివిజన్ లాలాపేటలోని ప్రొ. జయశంకర్ స్టేడియంలో చేపట్టిన జాతీయ స్థాయి ప్రమాణాలు గల మోడ్రన్ స్విమ్మింగ్‌పూల్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. దాదాపు రూ. 6 కోట్ల వ్యయంతో 2021లో స్విమింగ్ పూల్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఆరు నెలల కాలంలో పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువస్తామని అధి కారులు నేటికీ పనులు కొనసాగుతూనే ఉన్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపంతో సదరు గుత్తేదారుప నులను ఇష్టానుసారంగా కానిచ్చేస్తున్నారు. ఇలాంటి వారికే కొత్తగా లాలాపేటలో చేపట్టిన మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ పనులను సైతం అప్పజెప్పడం విడ్డూ రంగా ఉందని స్థానికులు ముక్కున వేలేసుకుంటు న్నారు. స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులు ప్రారం భమై నేటికి సంవత్సరం కాలం పూర్తి కావ స్తుంది. ఈ వేసవిలోనైనా అందుబాటులోకి వస్తుందని భావించిన లాలాపేట వాసులకు నిరాశే మిగిలింది.

2007లో శిలాఫలకం..

గత 2007 ఫిబ్రవరిలో అప్పటి, ప్రస్తుతం ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, లాలాపేట కార్పొ రేటర్ వరప్రసాద్ హయాంలోనే లాలాపే టలోని మున్సిపల్ మైదానంలో స్విమ్మింగ్ పూల్ నిర్మాణం కోసం శిలాఫలకం వేశారు. నాటి నుంచి నేటి వరకు దాదాపుగా 16 ఏళ్ల కాలం నుంచి లాలాపేట వాసులకు ప్రతి సమ్మర్‌లో స్విమ్మింగ్ పూల్ అందుబాటు లోకి వస్తుందని ఎదురుచూస్తునే ఉన్నారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ప్రత్యేక రాష్ట్రం తెలం గాణ ఏర్పాటైంది. రాష్ట్రం ఏర్పాటై తొమ్మిదే ళ్లైనా లాలాపేట ప్రజలకు స్విమ్మింగ్ పూల్ అందుబాటులోకి రాలేదు. గతంలో మున్సి పల్ మైదానంలో స్విమ్మింగ్ పూల్‌కు ప్రతిపా దన చేశారు.

స్థానికుల వ్యతిరేకత కూడా కారణమే!

కాలాయాపన తో మైదానంలో ఉమ్మడి రాష్ట్రంలో గ్రేటర్ హైదరాబాద్ తొలి మేయర్ బండ కార్తీకరెడ్డి హయాంలో లాలాపేటలో స్టేడియం (ప్రొ. జయశంకర్ స్టేడియం) నిర్మాణం చేశారు. ఇండోర్, అవుట్ డోర్ గేమ్స్ ఆడుకోవ డానికి వీలుగా ఉంది. అయితే ఇప్పుడు స్విమ్మింగ్ పూల్ నిర్మాణం చేస్తే అవుట్ డోర్ స్టేడియం దెబ్బతింటుందని స్థానికుల్లో కొంత మంది దీన్ని వ్యతిరేకించారు. స్విమ్మింగ్ పూల్ నిర్మాణంలో జాప్యం కావడానికి ఇది ఒక కారణ మైంది. 50 మీటర్ల పొడవు, 21 మీటర్ల వెడల్పుతో స్విమ్మింగ్ పూల్ నిర్మాణం చేపడుతున్నారు. పిల్లల కోసం ప్రత్యేకంగా కిడ్స్ పూల్‌ను 40 స్క్వేర్ మీటర్ల ప్రదేశంలో 5 మీటర్ల వెడల్పు, 8 మీటర్ల పొడవుతో నిర్మిస్తున్నారు. దీం తో పాటు దుస్తులు మార్చుకునే గది, వెయిటింగ్ రూం, టాయిలెట్ వసతితో పాటు వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. అత్యాధునికమైన హంగు లతో నిర్మాణం చేస్తున్న మోడ్రన్ స్విమ్మింగ్ పూల్ నిర్మాణం పూర్తయితే లాలాపేటకు ఓ ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది. అథ్లెటిక్, జాతీయ స్థాయి ఈత పోటీలకు కేం ద్రంగా మారుతుంది.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి


శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కావ్యరెడ్డి, సుచిత్రశ్రీకాంత్

పద్మారావునగర్: మహిళలు అన్ని రంగాల్లో అభివృ ద్ధి చెందినప్పుడే సమాజం ప్రగతి పథంలో దూసు కుపోతుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్యరెడ్డి పేర్కొన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి ఫౌండేషన్ అధ్వర్యంలో పాన్‌బజార్ కమ్యూనిటీహా ల్‌లో ఏర్పాటు చేసిన మహిళల స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాన్ని ఆదివారం ఆమె కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కావ్యరెడ్డి మాట్లా డారు. మహిళలకు ఆర్థిక చేయూతనివ్వడానికి స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. మూడు నెలల పాటు మహిళలకు వివిధ అంశాల్లో శిక్షణనిచ్చి సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. ఈ కేం ద్రాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థి కంగా ఎదగాలన్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్‌లో మహిళల ఆర్థిక స్వావలంబన సాధించేం దుకు ఇలాంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రక్తహీనతపై అవగాహన సదస్సు


వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ కరుణకుమార్

కంటోన్మెంట్: రక్తహీనతతో అనేక ఆరోగ్య సమ స్యలు తలెత్తుతాయని ప్రముఖ హెమటాలజిస్ట్ డాక్టర్ కరుణకుమార్ అన్నారు. డాక్టర్ కేకేఆర్ కేన్సర్ కేర్ అండ్ సపోర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెస్ట్ మారేడ్‌పల్లిలో రక్తహీనతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కరుణ కుమార్ మాట్లాడుతూ.. రక్తహీనతను సకాలంలో గుర్తిస్తే ఆరోగ్య సమస్యలు దరిచేరకుండా కాపా డుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భం గా పలువురికి పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పించి సూచనలు, సలహాలు చేశారు.

ఆస్టర్ ప్రైమ్ ఆసుపత్రికి అవార్డు


అవార్డును అందుకున్న ఆసుపత్రి ప్రతినిధులు

అమీర్‌పేట: హెల్త్ కేర్ సేవా రంగంలో ఆస్టర్ ప్రైమ్ ఆసుపత్రికి అవార్డు లభించింది. గ్లోబల్ కాంక్లే వ్-23 సందర్భంగా అసోసియేషన్ ఆఫ్ ప్రొవైడర్ (ఇండియా) ద్వారా ప్రతియేట హెల్త్ కేర్ సేవల రంగంలో అత్యున్నత స్థాయి సేవలు అందించిన సంస్థలు, వ్యక్తులను అవార్డులు అందిస్తున్నారు. 2023 సంవత్సరానికి ఆస్టర్ ప్రైమ్ ఆసుపత్రి అవా ర్డుకు ఎంపిక కాగా జైపూర్‌లో జరిగిన సమావేశం లో అసోసియేషన్ ఆఫ్ ప్రొవైడర్ ప్రతినిధుల చేతుల మీదుగా ఆసుపత్రి నిర్వాహకులు అవా ర్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి హెచ్‌ఆర్ హెడ్ డాక్టర్ కాజా అశ్విన్ కుమార్ మాట్లాడుతూ.. అనువైన వాతావరణాన్ని కల్పి స్తున్న సంస్థగా అవార్డుకు ఎంపిక కావడం సంతో షంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ హెడ్ కళ్యాణ్ మారుముళ్ల, ఫాతిమా తహనియాత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు నిరంతరం అండగా ఉంటా

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్


మంత్రి తలసానిని సన్మానించిన కాచిబౌలి వాసులు

సనత్‌నగర్: నియోజకవర్గ వాసులకు తాను ఎల్లవే ళలా అండగా ఉంటానని, సమస్యలు తన దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరిస్తానని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మినిస్టర్ రోడ్డులో దక్కన్ మాల్ అగ్ని ప్రమాదం జరిగిన నాటి నుంచి పలుమార్లు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థి తులను పర్యవేక్షిస్తూ తమలో ఎంతో మనోధైర్యం నింపారంటూ రాంగోపాల్‌పేట డివిజన్ కాచిబౌలి ప్రాంతానికి చెందిన ప్రజలు ఆదివారం మంత్రి తలసానిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. భారీ అగ్ని ప్రమాదంతో పలు కుటుంబాలను ముందు జాగ్రత్త చర్యగా సురక్షిత ప్రాంతానికి తరలించి సుమారు 20 రోజుల పాటు వసతి, భోజన సౌకర్యం కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. తమ ఇళ్లకు అవసరమైన మరమ్మతులు కూడా ప్రభుత్వం ఆధ్వర్యంలో చేప ట్టడం, ఆర్థిక సహాయం అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ.. గతంలో ఎన్నడూ లేనివిధంగా అనేక అభివృ ద్ధి పనులు చేసి ప్రజల సమస్యలను పరిష్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. నియోజకవర్గ పరిధిలో వివిధ రాష్ట్రాలు, భాషలకు చెందిన ప్రజలు నివసి స్తున్నారని, వారి సమస్యలను తెలుసుకుని ఎప్పటి కప్పుడు పరిష్కరిస్తున్నానన్నారు. ఎలాంటి సమ స్యలున్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. మం త్రిని కలిసిన వారిలో కరణ్ చౌడ, వినోద్ చౌబా రియా, రాజేష్, జగదీష్, కల్పన, రాఖీ, శ్రీకాంత్, వెంకట్ ఉన్నారు.

క్రైం కార్నర్..

ప్రేమించి మోసం చేసిన వ్యక్తిపై కేసు

అమీర్‌పేట: భర్తకు విడాకులిచ్చి వస్తే పెళ్లి చేసుకుం టానని నమ్మించి, మరో యువతిని పెళ్లి చేసుకునేం దుకు సిద్ధమైన వ్యక్తిపై ఎస్ఆర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ సైదులు వివరాల ప్రకారం.. బోరబండ రాజ్‌నగర్‌లో ఉంటూ టెలీకా లర్‌గా పనిచేసే 27 ఏళ్ల యువతికి మహారాష్ట్ర జల్ గావ్‌కు చెందిన సైఫ్ అనే వ్యక్తి ఇన్‌స్టాగామ్‌లో పరి చయమయ్యాడు. ప్రేమిస్తున్నానని..పెళ్లి చేసుకుం టానని చెప్పడంతో ఇద్దరు సహజీవనం చేశారు. 2020లో యువతి తల్లిదండ్రులు మరో వ్యక్తితో వివాహం జరిపించారు. అనంతరం భర్తతో కలిసి దుబాయ్ వెళ్లింది. సైఫ్ ప్రతి రోజు ఫోన్ చేసి నీవు ఇండియాకు వస్తే పెళ్లి చేసుకుంటానని నమ్మబలక డంతో భర్తకు విడాకులిచ్చి దుబాయ్ నుంచి హైద రాబాద్‌కు వచ్చింది. గర్భం దాల్చి ఉండటంతో ఆమెకు అబార్షన్ చేయించాడు. కొన్ని రోజుల పాటు ఇద్దరు కలిసే ఉంటున్నారు. అయితే.. సైఫ్ తల్లిదండ్రులు సొంత గ్రామంలో ఈ నెల 22న మరో యువతితో నిశ్చితార్థం జరిపించారు. విషయం తెలుసుకున్న యువతి సైఫ్ ఇంటికి వెళ్లి జరిగిన విషయాన్ని తెలిపింది.సైఫ్‌తో ఉండేందుకు వారు అంగీకరించక పోవడంతో బాధితురాలు ఎస్ ఆర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

స్కూల్ బస్సు ఢీకొని కార్మికురాలికి గాయాలు

అమీర్‌పేట: పాఠశాల బస్సు ఢీకొని జీహెచ్‌ఎంసీ స్వీపర్‌కు గాయాలైన సంఘటన ఎస్ఆర్‌నగర్ పోలీ స్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. బోరబండ సైట్-3 సం తోష్‌నగర్ కాలనీకి చెందిన ఎస్.ఉషమ్మ (53) స్వీపర్‌గా పని చేస్తుంది. హబీబ్‌ఫాతిమా నగర్‌లోని ఏఆర్ మెడికల్ హాల్ సమీపంలో రోడ్డు ఊడ్చుతుం డగా అమానత్ పాఠశాలకు చెందిన బస్సు వేగంగా వచ్చి ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడింది. సమా చారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆమెను ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

అట్టహాసంగా ముగిసిన ఫిస్ట్‌బాల్ పోటీలు


విజేతలకు బహుమతులు అందజేస్తున్న మర్రి లక్ష్మణ్ రెడ్డి

కంటోన్మెంట్: బోయిన్‌పల్లిలోని కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్‌లో నిర్వహించిన శ్రీపతి వెంకట్రావ్ మెమో రియల్ రాష్ట్ర స్థాయి ఫిస్ట్‌బాల్ పోటీలు అట్టహాసం గా ముగిసాయి. సీనియర్ బాలుర విభాగంలో హైదరాబాద్ జిల్లా జట్టు విజేతగా నిలవగా, రం గారెడ్డి జిల్లా జట్టు రన్నర్‌గా నిలిచింది. జూనియర్ బాలుర విభాగంలో ఫైనల్స్‌లో వరంగల్ జిల్లా వశిష్ట స్కూలు జట్టు, సెయింట్ పీటర్స్ (హైదరా బాద్) జట్టుపై గెలిచి టైటిల్ సాధించింది. బాలి కల సీనియర్ టైటిల్‌ను విల్లా మేరీ కాలేజీ, జూని యర్ విభాగంలో కస్తూర్బా కాలేజీ జట్లు విజేత లుగా నిలిచాయి. ముగింపు వేడుకలకు వెటరన్ అథ్లెట్, ఎమ్మెల్లార్ విద్యా సంస్థల చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బహుమ తులు అందజేశారు. ముగింపు వేడుకల్లో తెలం గాణ ఫిస్ట్‌బాల్ అసోసియేషన్ చైర్మన్ జంపన ప్రతాప్, స్పాన్సర్ శ్రీపతి రఘుచరణ్, ఫిస్ట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ కొమ్ము వెంకట్, వంశీ కృ ష్ణ, హోప్ విజయ్, రాగిరు ప్రభుకుమార్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ ఎం. జైరాజ్, సత్యనారాయణ, జగదీష్, మల్లేష్ యాదవ్, షకీబ్, మహేందర్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం


బహుమతులు అందజేస్తున్న శ్రీలతాశోభన్‌రెడ్డి

లాలాపేట: క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతాశోభన్‌రెడ్డి అన్నారు. లాలాపేటలోని ప్రొ.జయశంకర్ ఇండోర్ స్టేడియంలో గత కొన్ని రోజుల నుంచి వెటరన్స్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. 13-75 ఏళ్ల విభాగంలో జరిగిన పోటీల్లో విజేతలకు ఆది వారం డిప్యూటీ మేయర్ బహుమతులు, ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మోతే శోభన్‌రెడ్డి, సునీల్, మల్లికార్జున్, నాగేశ్వర్‌రావు, దయాకర్, విఠల్, నవీన్, మధుబాబు, శ్రీనివా స్‌గౌడ్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో భరోసా..


సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తూ...

లాలాపేట: పేద, మధ్యతరగతి ప్రజలకు సీఎంఆర్ ఎఫ్ భరోసా కల్పిస్తోందని డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి అన్నారు. సయ్యద్ ఒమేర్‌కు సీఎం ఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ. 60 వేల చెక్‌ను ఆదివారం తార్నాకలోని ఆమె కార్యాలయంలో అం దజేసి మాట్లాడారు. ఆపదలో ఉన్నవారికి ఎల్ల ప్పుడు అందుబాటులో ఉండి ప్రభుత్వ పరంగా ఆదుకోవడానికి అన్ని చర్యలు తీసుకుంటామ న్నారు. ఈ కార్యక్రమంలో ఖాజా పాషా, షరీఫ్, జాహంగీర్ పాల్గొన్నారు.

తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలి


వైద్య పరీక్షలకు హాజరైన ప్రజలు

కంటోన్మెంట్: మారుతున్న జీవన శైలిలో భాగంగా తరచూ వైద్య పరీక్షలు నిర్వహించుకోవడం ఎం తైనా అవసరమని శ్రీగణేశ్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీగ ణేశ్ అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటోన్మెంట్ ఆరో వార్డు తాడ్‌బంద్, తవాయిపురాలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీగణేశ్ మాట్లాడుతూ.. చాలా వరకు ఆరోగ్య సమస్యలను ప్రాథమిక దశలో గుర్తిస్తే చికిత్స సులువవుతుందన్నారు. నిరుపేదలు తరచూ పరీక్షలు నిర్వహించుకునే అవకాశం అంతంత మాత్రంగానే ఉంటుందని ఈ నేపథ్యంలోనే తాము పన్నెండేళ్లుగా తరచూ వైద్య పరీక్షలు నిర్వహిస్తు న్నామన్నారు. ఈ శిబిరంలో వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మం దులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేందర్, డాక్టర్ కిరణ్, డా.రామచంద్ర సాగర్, డా. మొయినొద్దీన్ డా.సూర్య ప్రకాష్, కేర్ హాస్పిటల్ క్యాంప్ కోఆర్డినేటర్ శ్రీకాంత్, షేక్ ఖాజా, మధు, అవినాష్, రాకేశ్, సైదులు, శ్రావణ, సతీష్ పాల్గొన్నారు.

దళిత బంధు దేశానికే ఆదర్శం


లబ్ధిదారుడికి కారును అందజేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి: దళితబంధు పథకం దేశానికే ఆద ర్శమని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఆది వారం గాంధీనగర్ డివిజన్‌కు చెందిన బత్తుల కిర ణ్‌కు దళిత బంధు పథకం ద్వారా మంజూరైన కారును యువజన నాయకుడు ముఠా జైసింహతో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళితుల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ప్రభుత్వం దళిత బంధు పథకం అమలు చేస్తోం దని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దళిత సంక్షేమా నికి పెద్దపీట వేసి, బడ్జెట్‌లో దళిత బంధు పథ కానికి రూ.17,700 కోట్లను కేటాయించడం అభినందనీయమన్నారు. దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్‌కే సాధ్యమవు తుందన్నారు. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రాకేష్‌కుమార్, మాజీ కార్పొరేటర్ ముఠా పద్మ, నాయకులు ముఠా నరేష్, శ్రీనివాస్‌గుప్తా, గుండు జగదీశ్‌బాబు, మారిశెట్టి నర్సింగ్‌రావు, రవిశంకర్ గుప్తా, సత్యనారాయణ, పీఎస్ శ్రీనివాస్, రాజ్ కుమార్, హనుమంతు, జహంగీర్, వెంకటేష్, చం దు, సురేష్, ఎంబీ కృష్ణ పాల్గొన్నారు.

అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్

మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి


మాట్లాడుతున్న మర్రి శశిధర్‌రెడ్డి

బన్సీలాల్‌పేట: అవినీతి, అక్రమాలు, భూకబ్జాలకు బీఆర్ఎస్ కేరాఫ్ అడ్రస్‌గా మారిందని బీజేపీ నాయ కులు మర్రి శశిధర్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం బన్సీలాల్‌పేట్ డివిజన్ చాచా నెహ్రూనగర్‌లో జరి గిన ప్రజల గోస-బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు అవినీతి, భూకబ్జాలకు తెర లేపుతున్నారన్నారు. రోడ్లపై డబ్బాలు వేయించి, ఇళ్ల నిర్మాణదారుల వద్ద వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. తెలంగాణలో కేసీ ఆర్ నియంతృత్వ పాలన సాగుతుందని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పేరిట ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపుతూ ప్రజలను మోసం చేస్తున్నార న్నారు. దళితబంధువు బీఆర్ఎస్ నాయకులకే పరిమి తమయ్యిందని ఆ పార్టీకి గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. మహంకాళీ జిల్లా అధికార ప్రతినిధి వై. సురేష్ కుమార్, జిల్లా అధ్య క్షులు శ్యాంసుందర్ గౌడ్, టి. రాజశేఖరరెడ్డి మా ట్లాడారు. బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను పార్టీ నాయ కులు, కార్యకర్తలు ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం గౌడ్, రాజు, క్రిష్ణ, గిరి, సత్య నారాయణ గౌడ్, ఎ. శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీజేపీతోనే ప్రజారంజక పాలన..


మాట్లాడుతున్న బూర్గుల శ్యాంసుందర్‌గౌడ్

సనత్‌నగర్: రాష్ట్రంలో ప్రజారంజక పాలన అందించే సత్తా బీజేపీకే ఉందని, ఆ పార్టీ మహంకాళి-సికిం ద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు బూర్గుల శ్యాంసుంద ర్‌గౌడ్ అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో కొనసాగు తున్న స్ట్రీట్ కార్నర్ సమావేశాల్లో భాగంగా ఆది వారం సాయంత్రం సనత్‌నగర్ బస్టాండ్ సమీపం లోని వాల్మీకి జిమ్ వద్ద జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రపంచ దేశాలు ఆర్థి క మాంద్యంతో సతమతమవుతుండగా, భారతదే శంలో నరేంద్రమోదీ ప్రభుత్వం ఆధ్వర్యంలో దేశం స్థిరమైన ఆర్థిక వ్యవస్థతో పటిష్టంగా ఉందన్నారు. మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి బాట పట్టిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో కూడా బీజేపీ సర్కార్ వస్తే తెలంగాణ మరింత అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, ప్రభుత్వం అవలంబి స్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాల న్నారు. మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డి మాట్లా డుతూ.. అన్ని వర్గాలను ఆకర్షించేలా మోదీ పాలన ఉందన్నారు. మేడిన్ ఇండియాగా దేశాన్ని అభివృద్ధి పరుస్తూ ఎన్నో దేశాలకు మన ఉత్పత్తులను ఎగుమతి చేసే స్థాయికి ఎదిగామన్నారు. కార్యక్ర మంలో కన్నూరి క్రాంతికుమార్, కార్పొరేటర్ సరళ, నాయకులు ఆకూరి శ్రీనివాసరావు, హృషీకేశ్ పాల్గొన్నారు.